Reg No 757

# అభినవసరస్వతి

యను నొక మాసపత్రిక

నాగరఖండ స్వర్ణకారవ్యవహారాది బహుగ్రంథకర్తయగు
జానపాటి పట్టాభిరామశాస్త్రిచే
బ్రచురింపఁబడుచున్నది

జానపాడు

సంపుటము 21 { 1930 సం॥ ఫిబ్రవరి నెల } సంచిక 11

విషయములు



చందానిర్ణయము సంవత్సరమునకు

ప్రధానపోషకులకు రు 25 0 0 సహాయులకు రు 5 0 0
పోషకులకు రు 10 0 0 ,, గారులకు 3 0 0

Printed at the Chandr ... ur,
and published at Janapadu b...
Janapati Pattabh...
author of Nagarakhandam...
etc

# ప్రధానపోషకులు.

౧ శ్రీ శ్రీ జగద్గురు విరూపాక్ష స్వాములవారు, కందూరు.
౨ శ్రీ శ్రీ జగద్గురు పుష్పగిరి స్వాములవారు, కమలాపురం.
౩ బాకరాజు పరాంకుశరావుదేశాయిగారు. యాదవరం.
౪ రామసింగుగారు - నెల్లుట్ల
౫ ఇనిగెల వెంకటధర్మారెడ్డి సర్దేశముఖుగారు - ఆత్మకూరు.
౬ తంగెడ నరసింహారావుగారు, కరణం, మోర్జంపాడు.

## పోషకులు.

౧ రాజా వెంకటాద్రియప్పారావు, బహాదరు జమీందారుగారు-నూజవీడు.
౨ గూడూరి వీరసాంబశివరావు సర్దేశపాండ్యాగారు, మానుకొండూరు
౩ జాగర్లమూడి కుప్పుస్వామినాయఁడుగారు, కారంచేడు
౪ నెల్లుట్ల నరసింహారావుగారు, జనగాం
౫ లింగాల వెంకటరెడ్డి దేశముఖుగారు, కుందవరము
౬ రంగాచార్యులుగారు, ముక్త్యారు, దేశముఖు, మసీదుపల్లి.
౭ చారబుడ్డి రత్నారెడ్డిపటేలుగారు, న్యాలపోగుల
౮ రామయోంబికా పుస్తకభాండాగారము, లక్ష్మీనర్సాపురము.
౯ టి. లక్ష్మణసింగుగారు, జనగాం
౧౦ రాజా మంత్రిప్రగడ వెంకటహనుమంతరావు, రాఘవరావుగార్లు, లింగగిరి
౧౧ పిశుపాటి వెంకటరాయశర్మగారు, కరవది
౧౨ శ్రీ శ్రీ జగద్గురు అభినవ విరూపాక్ష పీఠాధిపతులు, దుగ్గందూరు.
౧౩ శ్యామాపంతుల వెంకటేశ్వరరావుగారు, తహశీల్దారు, ఆరుమూరు.
౧౪ కొత్వాలి వెంకటేశ్వరరావుగారు, సంగెం
౧౫ లింగాల రంగారెడ్డి దేశముఖుగారు, గణపురం,
౧౬ రాజా కందుకూరు సూర్యప్రకాశరావు బహద్దరు, జమీందారుగారు-దేవిడి.
౧౭ సాకుంట శివరావు దేశముఖ్ గారు, జగితాల.
౧౮ కురికాల వెంకటేశ్వరరావుగారు. పరకాల.
౧౯ మండ చినవెంకయ్యగారు, దండమూడి.

## సహాయులు

౧ కాకుమాను హనుమయ్యగారు, నర్సారావుపేట
౨ మెదక్ శివరావు దేశ[illegible]ఖు గారు, నల్లపల్లి
౩ వీరకాయల హనుమ[illegible] పాండ్యాగారు, రాయగిరి
లక్ష్మీనరసిం[illegible] గిరి
[illegible]పురం.
చెన్నపట్టణము.
[illegible]డ
[illegible], దుగ్గిరాల

# అభినవసరస్వతి.

| సంపుటము | జానపాడు | సంచిక. |
| --- | --- | --- |
| ౨౧ | శుక్ల సం॥ మాఘమాసము | ౧౧ |

## శారదాబిల్లు నాందోళనము.

—(:o:)—

౧. హరవిలాసశారదాగారు ప్యాసుచేయించిన బాల్యవివాహ నిషేధశాసనమునుగూర్చి ప్రకృతము మన దేశమందగు నాందోళనము పత్రికలద్వారమునను శాసన ముసలునకు వచ్చునని యీలోపల భయపడి చేయు నతిబాల్యవివాహము॥ వ॥నను నింకను ననేకమార్గములను సర్వజనప్రత్యక్షము. కాని చేయఁబడు నాందోళనమంతయు నింకను సందఱకును దెలియుటలేదనియే చెప్పనొప్పును. పత్రికల ద్వారమునఁగాని వార్తలు దేశదేశముల వ్యాప్తములు కాఁజాలవు. మన దేశపుఁ బత్రికలు నూటికి 99 రిఫార్మరులచేఁ బ్రకటింపఁబడునవి యగుట సత్యములైనను నసత్యములైనను నీ శాసనమును బోషించు సంగతులే యందుఁ గానఁబడుచుండును. ఎంతెంత మహాసభలు జరిగి యెంత తీవ్రాందోళనము చేయఁబడుచున్నను మన రిఫార్మరుల పత్రికలు వానిపై నెత్తుకొనవు. ఒకవేళ నెత్తుకొనినచో దాఁపుమాఁపు చేసి యధిక్షేపించుచు నసత్యములే వెల్లడించును. ఎంతవాఁడైనను పూర్వాచారపరాయణుఁడు పంపిన వ్యాసమును బ్రచురింపవు. ప్రచురించిన నతిసంగ్రహము చేసి ప్రచురించును. అస్మద్దేశ భాషాపత్రికలు పూర్వాచారపరాయణులకుఁ జేయుచున్న మహోపకార మియ్యది. ప్రభుత్వమువారు తమ భాష మన దేశమున వ్యాపింపఁజేసి జనుల మనముల మార్చుచున్నట్లు పత్రికలును వార్తాప్రకటనవ్యాజమున

దేశస్థుల మనంబుల మొదలు చూఱగొని క్రమముగా మన మత
మునకు విరుద్ధమైన యాంగ్లేయాచారములయందు బద్ధశ్రద్ధు లగునట్లు
చేయుచున్నవి. ప్రకృతము మనకు రాజవిద్యయైన యాంగ్లభాష
వోలెఁ దదాచారములనే నెలకొలుపఁదలఁచు నిట్టిపత్రికలకే వ్యాప్తి
యెక్కువ. అవి యెంతదుర్నీతిబోధకములైనను జనసామాన్యమునకు
వానియందే యభిరుచి యెక్కువ. అట్టివానినే సర్వదా పఠించి
పెక్కండ్రు దుష్పథమునఁ బడుచున్నవారు. తత్రత్యవిషయములకుఁ
బూర్వపక్షకములైన కొలఁదిపత్రిక లున్నను వానికి వ్యాప్తి చాలఁ
దక్కువ. అట్టిపత్రికలు బీదగిలి మాసమునకును వారమునకును వెలు
వడుచుఁ బైపత్రికల జయింపలేక యుండుచున్నవి. భారతీయులకు
శాస్త్రసిద్ధములైన యజ్ఞయాగాదు లాచరింపఁబడినను ధర్మబోధలు
చేయఁబడినను వేయేల యెట్టిపుణ్యకృత్యులు కావింపఁబడినను వాని
పేరెత్తకపోఁగా మీఁదుమిక్కిలి యజ్ఞములు హింసాప్రధానములనియు
యాత్ర లనావశ్యకములనియు నేమేమోయనియుఁ బూర్వపక్షము చేయు
మనదేశభాషాపత్రికలు చాల నక్రమ మాచరించుచున్నవి. తత్పత్రు
లెట్టినిరక్షరకుక్షులైనను నట్టివ్యాసములు వ్రాసియిచ్చినఁ దాము మఱి
కొంతపెంచి వానిని బ్రచురింతురుకాని యెంతకొమ్ములు తిరిగిన
పండితుఁడైనను బూర్వాచారపరాయణుఁడగుచో బుట్టదాఖలు చేయు
దురు. ఏవిధవపెండ్లియో యేరజస్వలావివాహమో యేచండాలుని
దేవాలయప్రవేశ ప్రయత్నమో శ్లాఘించి కొండంతలుచేసి ప్రక
టింతురుకాని యిచట నీయజ్ఞమయినదనికాని పండితసభ నడచినదని
కాని యీయాత్ర పుణ్యప్రదాత్రియనికాని మఱచియైనను చెప్పరు.
తత్ప్రతికూలపత్రికలలోఁ ద్విలింగప్రస్తుత మంతగాకున్నను గొంత
యైనను బ్రాగుక్తమహానర్థములఁ దొలఁగించుటకుఁ దోడుపడుచున్న
దని యనవచ్చును.

భారతీయుల భాగ్యము పండుపండెడిచో దినపత్రికగాఁగూడఁ
గాఁగలదు. తత్సంపాదకులు తండ్రితాతలనాఁటినుండియు సంస్కృ
తాంధ్రభాషలలోని యత్యుత్తమగ్రంథముల నన్నిటిని ముద్రింపించి

యాంధ్రదేశీయులకు మహోపకార మాచరించుచున్నవారు. కాని దినపత్రికయన్న సామాన్యకార్యముకాదు. బహుధనసాధ్యము. అట్టి పత్రిక లనేకసహస్రజనులు చందాదారులుగా నున్నఁగాని నిరంతరాయముగా సాగనేరవు. అందులకు దినపత్రికగాఁ జేయుఁడనిప్రోత్సహించువారుమాత్రము వేన వేలు బయలుదేరిరి కాని చందాదారులుగా నుండువారుమాత్ర మంతగా బయలువెడలినట్టు కనుపట్టను. ఎప్పుడో యొకవ్యాసము వ్రాసిపంపుచున్న మన కూరక పత్రికపంపరా యని యనుకొనువారి ప్రోత్సాహము దినపత్రిక చేయుట కంత బలిష్ఠము కాఁజాలదు. అయినను దత్సంపాదకులగు వావిళ్ళ వెంకటేశ్వరశాస్త్రిగారు తరువాత స్వాభివృద్ధిహేతువైనను నారంభముననే యనేకులు చందాదారులగుటకే యాశపెట్టుకొనక యాత్మీయపత్రిక యర్ధవారమునకో లేక ప్రత్యహమో ప్రకటింపఁ బ్రయత్నించుచున్నవారు. అందులకుఁ గొంత మూలధనము సేకరించి కార్య ముపక్రమింతురు. కలియుగ దానకర్ణులైన పిఠాపురపురాజాగారు కొన్ని వేలధన మప్పుడే యొసఁగియుండిరి. వారో లేక మఱియొక మహారాజో మఱికొన్ని వేలు సమర్పించిన దినపత్రికయై త్రిలింగ దేశము నుద్ధరింపఁగలదు. ఈ శారదాబిల్లును గుఱించి మనదేశమం దగుచున్న యాందోళనముకంటె నినుమిక్కిలి యుత్తరహిందూస్థానమున నగుచున్నది. కాంగ్రెసునేమి గాంధిగారినేమి కలవరపెట్టుచున్నారు. కుంభమేళనమున గొప్ప యాందోళనము చేయఁబోవుచున్నారు. అక్కడి సమాచారములన్నియు నక్కడిపత్రికలు ప్రచురించుచున్నవి. అన్యభాషయగుట నస్మద్దేశీయుల కవి యంతగాఁ దెలియవచ్చుటలేదు. అట్టివిగూడఁ ద్రిలింగ తెలియఁజేయుచున్నది. బనారసులోఁ బండితజనైకవేద్యమై బ్రాహ్మణసమ్మేళనపత్రిక ప్రచురింపఁబడుచున్నది. పండితపామరోభయపఠనీయమై యదియే పత్రిక హిందీభాషనుగూడ నిపుడు వెలువడుచున్నది. అట్టి పత్రిక లస్మదాదులచేఁ గొన్ని తెప్పింపఁబడుచున్నవి. అందలి ముఖ్యవ్యాసము లపుడపుడు ప్రకటించుచుండెదము.

# బ్రాహ్మణ మహాసమ్మేళనము.

(హిందీ పత్రిక.)

ది 2-12-1929.

శ్రీకాశీక్షేత్రమునుండి పండిత కమలనయనాచార్య శాస్త్రిగారిట్లు హెచ్చరించుచున్నారు —

ఈదినమువఱకు నేను గాంగ్రెసును రాజనైతిక సంస్థయని యనుకొని యుంటిని. ఇది యెప్పటికిని ధార్మికవిషయములకు నష్టము కలిగింపదనియు నమ్మకము కలిగియుండెను. ఎప్పుడు కాంగ్రెసునందు బ్రధాననాయకుఁడగు మోతీలాలు నెహ్రూయను నాతఁడసంబ్లీలో బహిరంగస్థలమున "ధర్మశాస్త్రములను నమ్ముటకై నేను సిద్ధపడి యుండలేదు. వానియందు నాకు విశ్వాసములేదు" అని చెప్పెనో యిటులనే మఱికొందఱు కాంగ్రెస్సునాయకులు "భారతవర్షమందు వర్ణవ్యవస్థయుండఁగూడదు. భోజనప్రతిభోజనములు వివాహములు నన్ని వర్ణములవారలుఁ గలసి చేసికొనవలయును. అస్పృశ్యతయనుమాట యుండఁగూడదు. అందఱును స్పర్శార్హులే. ఈపనులను నెఱవేర్చుట మాముఖ్యోద్దేశము" అని చెప్పిరో యప్పటినుండి కాంగ్రెసు సనాతనధర్మధ్వంసకము గాన దానిని నశింపఁజేసినఁగాని సనాతనధర్మమునకుఁ దావులేదని తోఁచినది. నెహ్రూ రిపోర్టునందు ధర్మరక్షణ విషయమై ప్రస్తావమే చేయఁబడలేదు. ఇట్టిస్థితిలోఁ గాంగ్రెసునందు మనము విశ్వాసముంచుట యెట్లు ఘటించునో? మనధర్మమును ధ్వంసముచేసికొని మనము సంపాదించెడి స్వాతంత్ర్యమెట్టిది? అది యస్వాతంత్ర్యమే యగును. ఈనాయకులు మాటలు చెప్పుటయేగాక ధర్మధ్వంసకమైన శారదాబిల్లునుగూడఁ బ్యాసుచేయించిరి. ఇట్టిసమయములో సర్వవిధములచేతను సనాతనధర్మసంరక్షణమునకై పాటుపడుచు వీరిని విరోధించుట మనకుఁ గర్తవ్యము. సనాతన ధర్మావలంబియగువాఁడు తన మాన మర్యాదలను గాపాడుకొన నుద్దేశించెనేని మన దేవాలయములను మనధర్మశాస్త్రములను రక్షించుకొనఁదలంచె

నేని యట్టివానికి ధర్మనాశకులును బిస్కెట్ కోడిగుడ్డు మొదలగు నభక్ష్యములను భక్షించునట్టియు రిఫార్మరులగు నాయకుల యధ్యక్షతచేఁ గళంకితమగు కాంగ్రెసును బహిష్కరించి తీరవలయును. ఎందుకనఁగా, దీనికిఁ బ్రధాననాయకుఁడగు గాంధి ధర్మశాస్త్రములను గట్టుగట్టి యొకమూలఁ బాఱవేయవలెనని చెప్పెను. గోవును జంపించెను. ఒకసభలోని యాంగ్లేయవిద్యార్థులకు దొరకినంతవరకువిధవలనే కాని కన్యకల వివాహమాడవద్దని బోధించెను. తన సబర్మతీ భవనమునఁ జండాలురచేఁ బాకము చేయించి బ్రాహ్మణుల భుజింపఁజేసెను. చండాలుర మలమూత్రములను బ్రాహ్మణులచేఁ బరిశుభ్రము చేయించెను. రాజప్రతినిధికి బాలికలకుఁ బదునెనిమిది సంవత్సరములతిక్రమించిన వెనుక వివాహముచేయుట నాయభిప్రాయమని తంతివార్త నంపెను. ఇట్టిపనులన్నియు ధర్మశాస్త్రవిరుద్ధములు. మహాపాపకార్యములు. ఇట్టివాని నాచరింపఁజేయందలంచిన గాంధి హిందూధర్మశాస్త్రప్రకారము మహాపాపాత్ముఁడు ఇట్టివాని ప్రధాననాయకత్వముచే జరుపఁబడుచున్న కాంగ్రెసుధర్మధ్వంసకము. దాని విధ్వంసనమే మనకుఁ గర్తవ్యము. వీరుస్వాతంత్ర్యమిప్పించెదమని యాశపెట్టి మనవారినోట్లను సంపాదించి మన మతమునకుఁ గంఠపాశమనఁదగిన శారదాబిల్లును దెచ్చిపెట్టినారు. ఇంకను మన ముపేక్షించి కాంగ్రెసు విఘటనము సేయమేని నాయకులనెడి నరపిశాచము లింక నెన్నియో బిల్లులను మన తలపై మోపనున్నారు. కనుక నోసనాతన ధర్మాభిమానులారా! మీ యాత్మ గౌరవమును గాపాడఁదలంచితిరేని కాంగ్రెసుకుఁ దిలాంజలుల నీయుఁడు. నేనును స్వరాజ్యమును గోరువాఁడనే. స్వదేశీయ వస్త్రధారణము నంగీకరించువాఁడనే. కాని యీ నరపశువులు భారతవర్షప్రాచీన సభ్యతను రూపుమాపి యాంగ్లేయ సభ్యతను స్థాపింపఁబూనుటను సహింపను. వర్ణాశ్రమయుత స్వరాజ్యసంస్థ మనకుఁ గావలెను గనుక నేను భారతీయుఁడనను ప్రతిమనుజుఁడును ప్రాచీనాచారములనే రక్షింపఁగోరు ప్రతిమనుజుఁడును గాంగ్రెసును బహిష్కరింపవలెను. ఇదియే యిప్పుడు మనకుఁ గర్తవ్యము. ఇస్లాం ధర్మము నాశ

టించెడి ప్రతిమహమ్మదీయుఁడును గాంగ్రెసును బహిష్కరింపవలెను. స్వధర్మరక్షణమునకై ప్రాణసమర్పణముఁ జేయ సమకట్టు గురునానక గురుగోవింద సింహానుయాయులగు సిక్కులును గాంగ్రెసు సంబంధమును వదలుకొనవలయును. వీరందఱును ఢిల్లీలోఁ బ్రతిష్ఠితమైన వర్ణాశ్రమ స్వరాజ్యసంఘమునకు మెంబరులై వర్ణాశ్రమ ధర్మరక్షణముఁ జేయుచు స్వరాజ్యాందోళనముఁ జేయవలయును. అట్లుచేయకేని భారతవర్షీయ మాన మర్యాదలు నశించును. ఆంగ్లేయ నాగరకతయే మనకును ఘటించును. దీనివలన ననేకానర్థములు పొసంగును.

కాశీక్షేత్రమునకు గాంధి వచ్చినప్పుడు షుమారు 20000 వేల జనులు నల్ల జెండాలతో బయలుదేరి గాంధి ప్రభృతులను బహిష్కరించిరి. కలి రాక్షసులగు నీదేశనాయకాభాసుల కపజయము కలుగని యెడల సనాతన ధర్మమునకుఁ దావులేదు. కనుక జాగరూకులు కండు లెండు. ఉత్తిష్ఠత ! జాగ్రత ! !

---

# శ్రీ పుష్పగిరి పీఠాధిపతులఁగూర్చిన పద్యములు.

:o:

శా. శ్రీమచ్ఛర్వాణి దేవదేవుని జగత్క్షేమంకరున్ శంకరున్
భీమున్ దుర్జనభీము నాశ్రితమనోభీష్టప్రదాతన్ సుర
స్తోమత్రాతను గృత్తివాసు నగవాసున్ జంద్రమౌళీశ్వర
స్వామిన్ గోపతిగామి నేఁ గొలుతు వాంఛాసిద్ధికెల్లప్పుడున్

సీ. అఱువది నాల్గువిద్యలు పూర్తిగా నేర్చి
విద్వన్మణులను మెప్పించె నితఁడు
సర్వమతంబుల సమముగా నరసి జ
గద్గురుండనఁ గీర్తిగాంచె నితఁడు.
మహి బౌద్ధచార్వాకమతముల నామావ
శేషంబుగాఁ జేసి చెలఁగె నితఁడు
ఉభయభారతికి మెప్పుదయింపఁగఁ బరకా
యప్రవేశ మొనర్చి యలరె నితఁడు.

గీ. శాంతశమదమసద్గుణస్వాంతుఁడగుచు
యతిశిరోమణినా భువి నలరె నెతఁడు.
అపరశంకరుఁడన నెతఁ డట్టి యాది
శంకరగురూత్తముని సదా సన్నుతింతు.

సీ. స్వీయ మహత్త్వతేజంబు వెలియమ్యో
ననఁగఁ గాషాయవసనము దనర
ప్రవిమలకీర్తిధావళ్యమో యనునట్లు
తనువునందు విభూతి దనరుచుండ.
నారాయణస్మరణద్యోతకంబనఁ
గేలున జపమాల గ్రాలుచుండ
తనరు నోంకారమంత్రపఠనమనురీతి
నోష్ఠద్వయీవాద మొప్పుచుండ

గీ. అపరశంకరుఁడనన్నొప్పునట్టి పుష్ప
గిరిసుపీఠసామ్రాజ్యభర్తయతివ
తంసు నభినవోద్దండవిద్యానృసింహ
భారతీస్వామికి ననేకవందనములు.

మ. ఘనపాపాంబుదవాయురూపము మహాజ్ఞానాంధదీపంబు పు
ణ్యనిదానంబు పవిత్రమూర్తి సుజనవారామోదసంధాయకం
బనఘా! తావకదర్శనంబు ఘటనం బయ్యెంగదా! నేఁడు నా
కని మోదించెద నిమ్మి ధన్యుఁడను విద్యానారసింహప్రభూ!

మ. స్వమతద్వేషుల ధర్మదూరులను సంసారార్ణవోద్భూత సం
తమసోద్విగ్నుల నీతిబాహ్యుల దయాతాత్పర్య యుక్తుండవై
విమలస్వాంతులఁ బుణ్యవంతులనుగా వేడ్కన్ బొనర్పన్ సమ
స్తమహీమండలమం దొనర్చెదవు సంచారంబు యోగీశ్వరా!

చ. స్ఫటికశిలావినిర్మిత శివాధవలింగము వజ్రమౌక్తికా
ఘటితకిరీటహారములు కాంచనభూష లలంకరించి వి
స్ఫుటముగ మంత్రముల్ సదువుచున్ నివసించియుఁ బీఠికన్ మహో
నటు నభిషేకపూజన లొనర్పఁ గనుంగొని శ్వేతభూధరం
బిటఁ జనుదెంచె నా భ్రమ వహించితి కేవల యోగిసత్తమా!

సీ. లోకుల నోసరిలుం డోసరిలుండను
రక్షకభటరాజి రవము సెలఁగ
ఘనజటారూపంబుగా వేదపాఠం బొ
నర్చువిప్రాళి నినాద మెసఁగ
చీమపాటికయుండ సేవఁజేయుచు నెప్డు
శిష్యావళి పరివేష్టించియుండ
ఇరుపార్శ్వములను జామరములు గైకొని
పారులు వీచుచుఁ జేరియుండ
గీ. వేత్రహస్తులు గొలువఁగా వివిధవాద్య
రవములొప్ప గజోష్ట్రసైంధవపదాతి
బలములోనున్న నీవైభవంబుఁజూడ
సమయము లభించె యతిలోకచక్రవర్తి!

ఉ. కన్నులపండువయ్యె మిముఁ గాంచఁగ. ధన్యుఁడనైతినయ్య. నా
పున్నెపుఁజెట్టు పెద్దదయి పూచి ఫలించెను. వెండి దర్శనం
బెన్నటికబ్బునో తెలియుటెట్లు? లభించున గోరినప్పుడీ
చెన్నటి కోజగద్గురు! ప్రసిద్ధవిశుద్ధతపోధనాగ్రణీ!
గీ. రాక కుప్పొంగునట్టి సంద్రమనఁగఁ దమ
రాకకు ముదించినాఁడ సర్వసమమూర్తి!
ఆగమంబున కలరు బ్రాహ్మణుఁడన భవ
దాగమమ్మున కుప్పొంగితివయ్య నేను.
గీ॥ తరణి నిందించు నా దివాంధంబులట్లు
కౌముదిని గేరునట్టి చకోరంబులట్లు
అవనిఁ గొందఱు మూఢజనావళి తమ
రాక నిందింపఁ గలదొకో మీకు లోటు?

మ. అరవిందేక్షణ దివ్యపాదకమలధ్యానానురక్తుండ శ్రీ
ధరరాట్పూనుఁడ విష్ణుదాసకుల శుద్ధక్షీరవారాశి శ్రీ
గిరిజానాథ శిరోవిభూషణుఁడ లక్ష్మీకాంతనామాంధ్ర భా
షాకవితాదరతుండ బుధదాసుండన్ జగద్దేశికా!

(A)

# సచ్ఛూద్ర సత్యచరిత

———:o:———

కమ్మ, రెడ్డి, తెలగ, వెలమ మహాశయులారా !

జగత్పితయగు పరమేశ్వరుని నాల్గుభాగములైన శరీరమందు బ్రాహ్మణ క్షత్రియ వైశ్య శూద్రు లుద్భవించిరనియు సంస్కృతవాఙ్మయములో వారికి శర్మ వర్మగుప్త దాసులను నుపనామములు వ్యవహారములోనుండెననియు మీపెద్దలు సమ్మతించియుండఁగాఁ బాశ్చాత్యుల వ్రాఁతలు ప్రమాణములుగా నమ్మి బ్రాహ్మణేతరుల మనియు ద్రావిడులమనియు సూర్యదేవర రాఘవయ్యగారును త్రిపురనేని రామస్వామిచౌదరిగారును వెలగల సుబ్బారెడ్డి (మారుటేరు, పశ్చిమగోదావరి)గారును స్వజాత్యవమాన గ్రంథములు వ్రాయుచు బ్రాహ్మణనిందతోఁ బూర్తిచేసిరి. బ్రాహ్మణులలోఁ బంచద్రావిడులు (మచ్ఛభుక్కులు కానివారు) పంచగౌడులు(మచ్ఛభుక్కులు) గలరుగాని యాంధ్రశూద్రులలో ద్రావిడులు లేరు. ఇపుడిపుడే యాదిద్రావిడాదిమాంధ్రుల మని మాలమాదిగెలు బయలుదేరినారు- బ్రాహ్మణులుకానివారెల్ల బ్రాహ్మణేతరులే గాన నపుడు మాల భాగ్యరెడ్డివర్మకూడ బ్రాహ్మణేతరుఁడ ననును. అపుడు మీ బ్రాహ్మణేతరశబ్దమపహాస్యముగాదా?

ఆంధ్రవాఙ్మయములోని—

౧॥ కమ్మ= దేశ్యపదము= కమ్మనాఁటి బ్రాహ్మణులు- కమ్మలు లేక కరణకమ్మలు—ఈ బ్రాహ్మణులైన కమ్మలలో బొబ్బారి కమ్మలు బడగలనాటి కమ్మలని పలుభేదములు గలవు- వీరే శాసనములలోని, ప్రతిగ్రహీతలు- కమ్మనాఁటిలోని శూద్రులును గమ్మవారె-వీరే పలు కృతులందిన వాసిరెడ్డివారు యార్లగడ్డవారు మొదలగువారు.

౨॥ రెడ్డి= దేశ్యపదము= ఇందుఁబాకనాఁడు వెలనాఁడు మున్నగు పలుభేదములు గలవు- పాకనాఁటిలోని బ్రాహ్మణులు శ్రీనాథాదులు; పాకనాఁటిరెడ్లు శూద్రులు. వీరే యిప్పటి దోమకొండ ప్రభువులు— పలుకృతులందిన వారు-వీరిలో మల్లారెడ్డి విద్యావంతుఁడై శివధర్మోత్తరము వ్రాసెను. అందుఁదాను శూద్రుఁడనెను- వీరివంశికు

లింకొకరు భద్రాయురభ్యుదయము కృతినందిరి. అందు నచ్ఛూద్రుల ముని కంఠోక్తిగా వ్రాయించుకొనిరి. ఇట్లు వెలనాటిరెడ్లు వెలనాటి బ్రాహ్మణు లాదిగాఁ గలరు.

3॥ తెలగ= దేశ్యపదము= తెలుఁగుదేశపు బ్రాహ్మణులు-తెలగాణ్యులు. తెలుఁగునాఁటిశూద్రులు, తెలగాలు. వీరికి దేశభేద ముల ననుసరించి బలిజె కాఁపు మున్నగు పట్టపుపేరులు గలవు. వీరిలో మధురమండలమేలిన చేవప్పనాయుఁడు వెంకటకృష్ణప్పనాయుఁడు మున్నగువారు ప్రఖ్యాతయశులు. ఇందు వెంకటకృష్ణప్పనాయుఁడు సారంగధర చరిత్రలోఁ దాను శూద్రుఁడనని వ్రాసికొనెను.

౪॥ వెలమ= దేశ్యపదము= వీరికిఁ బద్మనాయకాదులగు పట్టపుపేరులు గలవు. ఇందు జటప్రోలు సంస్థానాధిపతి మాధవరాయ ణింగారు చంద్రికాపరిణయము వ్రాసెను. అందు విష్ణుపదకమలమందుఁ దన పద్మనాయకకుల ముద్భవించెనని వ్రాసెను. ఇట్లు కొన్నిగ్రంథము లలో విష్ణుపదకమలమందుఁ బుట్టిరనియుఁ గొన్నిగ్రంథములయందు బ్రహ్మదేవుని పదకమలమందుఁ బుట్టిరనియు వీరు తుర్యతురీయజాతి నాలుగవజాతి యవరవర్ణము మున్నగు శూద్రశబ్దార్థసూచకపదంబు లనే వాడిరి.

ఆంధ్రదేశము నాఁడులుగా విభజింపఁబడిన కాలమున నాయా జాతులలో ముఖ్యముగా నాద్యంతజాతులయిన బ్రాహ్మణులు శూద్రులు నాయా నాఁడుపేరునే సంకేతముగా నిడుకొని యిటీవల జీవనార్థమై పలుదేశముల కేగినను మొదటి నాఁడుపేరు నిప్పటివఱ కాయా జాతియం దభిమాన మున్నవారు వాడుకొనుచున్నారు. విధ వావివాహము జాత్యంతరవివాహము వివాహబంధవిచ్ఛేదము గోరు సంస్కర్తల కొక జాతినిర్ణయము లేదు. ఆర్యసమాజ మతానుసా రము తండ్రిదియొకజాతి గుణకర్మములనుబట్టి పుత్రుని దొకజాతి యుద యస్నానజపాదులు చేసిన నొకజాతి మధ్యాహ్నము బేరముచేసిన మఱొ కజాతి యనంతరము రాజకీయోద్యోగముచేసిన . నింకొకజాతి యప జి. యస్. బి. సరస్వతి శిష్యుఁడగు సూర్యదేవర రాఘవయ్యావాని సతీ

ర్యుఁడగు వెలగల సుబ్బారెడ్డి మున్నగువారి మతము. ఈ కలిలో నట్లు లేదు, జరుగదు. కూడదని మామతము. కావుననే, రాఘవయ్యాయు వెలగల సుబ్బారెడ్డియు వారిశిష్య ప్రశిష్యులును మా చతురాననసంతతి బ్రాహ్మణులను, బ్రాహ్మణఋషులను నన్నుఁగూడఁ దిట్టనారంభించిరి. మా వైదికబ్రాహ్మణులలోఁ గూడ వేగినాఁడు వెలనాఁడు ములికినాఁడు తెలుఁగునాఁడు కోసలనాఁడు నని భేదములుగలవు. జీవనార్థమై పలుదేశముల కేగిరి. ఆయాదేశనామములతో వ్యవహరింపఁబడిరి.

---

{ కమ్మ రెడ్డి తెలగ వెలమలకుఁ బూర్వప్రభువులు శూద్రులమని సమ్మతించి వ్రాసి వ్రాయించుకొన్న ప్రబంధములు. }

౧. కమ్మవారందినకృతులు:- ద్రౌపదీపరిణయము–ఇయ్యది యమరవాది రామయనామధేయకవివరునిచే వ్రాయఁబడి ముక్త్యాల సంస్థానాధీశ్వరులగు రాజా వాసిరెడ్డి ముక్తీశ్వరప్రసాదు బహద్దరు జమీందారు మన్నెసుల్తాన్ గారికిఁ గృతియొసంగఁబడినది. ఇందుఁ గమ్మవారు శూద్రులని కంఠోక్తి;

మ॥ నిరతధ్యాన మునీంద్రహృద్భవనసందీప్తప్రదీపంబు శ్రీ
కరసంవాహనసంయుతంబు నతలేఖస్ఫారచూడామణీ
కరనిరాజనరాజితంబునగు శ్రీ కంజాక్షుపాదాబ్జమం
దు రహిన్ గంగకుఁ గూర్మితమ్ములయి శూద్రుల్పుట్టి రచ్చాకృతిన్.

ఉ॥ అమ్మధుజిత్కులోద్భవకులాఢ్యులలో నొకకొంద ఱాత్మ భా
గ్యమ్మునఁ గల్మిఁ గమ్మదనమందుట దానమనీష నీప్సితా
ర్థమ్ములనిత్తు మర్థితతి రమ్మని కమ్మ లిఖించి సర్వదే
శమ్ముల కంపుటన్ ధరణి సన్నుతికెక్కిరి కమ్మవారనన్.

౨. కాంచీమాహాత్మ్యము. ఇది కొప్పరాజు సుబ్బరాయకవి విరచితమై శ్రీముక్త్యాలసంస్థానాధీశులందిన కృతియె.

చ॥ సరసిజనేత్రునాభి విధి సంభవమందెను. దత్పదంబులం
దురుతరశూద్రవంశము సముద్భవమయ్యెను. వారిలోపలన్
గరిమవహించి మించె ధరఁ గమ్మకులం బరయంగ. నందులో
వరమగు వాసిరెడ్డిఘనవంశము వాసికినెక్కె మిక్కిలిన్.

3. కృష్ణామాహాత్మ్యము ఇది తాతంభట్టు గురుమూర్తిశాస్త్రి గారిచే రచియింపఁబడి శ్రీముక్త్యాల సంస్థానాధీశులకే కృతి యీయఁబడినది.

సీ॥ నారాయణుని దివ్యనాభిపద్మమునందు
నలుమోముదమ్ముల నలువ పుట్టె
అమ్మహాత్ముని ముఖమందు విప్రులు భుజం
బుల రాజు లుదయించి రలఘుమతులు
పరయశస్సాంద్రులు వైశ్యకులోత్తము
లుత్సంగతలమున నుదితులైరి
పరమపవిత్రమౌ పాదాంబురుహమందు
శూద్రులు గలిగిరి సుభగమతులు

గీ. విధిముఖభుజోరుపాదారవిందములను
జనన మీరీతిఁగనె నాల్గుజాతు. లందుఁ
బాదసంభవకులములోఁ బ్రణుతి గాంచెఁ
వాసిరెడ్డ్యన్వయము చాల వన్నెకెక్క.

౪. సరసహృదయానురంజనము. ఇది ములుగు పాపయారాధ్యులను మహాకవిచే రచియింపఁబడినది. శ్రీరాజా వాసిరెడ్డి వెంకటాద్రినాయుఁడు బహద్దరు జమీందారు మన్నెసుల్తాన్ వారికడ మంత్రులుగా నుండిన పోత్తూరివారి కంకితమీయఁబడినను నందు శ్రీ వాసిరెడ్డి వెంకటాద్రి నాయుఁడుగారి వంశ మిట్లభివర్ణింపఁబడినది.

క॥ అద్దేవుని ముఖకమలము
గద్దరి కమ్మదనమెల్ల గమ్మునఁ గ్రమ్మెన్
బెద్దయునని పెద్దలు గన
సద్దయగల కమ్మకులము సంభవమందెన్.

కం॥ ఈ మహిలో మహిమాస్పద
మై మహితులు మెచ్చ నర్థిమందారగుణో
ద్దాముమగు కమ్మకులమున
శ్రీ మహితంబైన వాసిరెడ్డి కులంబున్.

౫. అహల్యా సంక్రందనవిలాసము. ఇదియు ములుగు పాపయారాధ్యకవిప్రణీతమే. వాసిరెడ్డిప్రభువుల కంకితమీయఁబడినదియె.

ఉ॥ పావనమైన యా నలువ పాదసరోజమునందు సంతత
శ్రీవెలయంగ సర్వగుణసేవిత వైఖరిఁ గమ్మవంశ మా
ర్యావనతత్పరంబగు నయాఢ్యతనొప్పెఁదదన్వవాయమం
దీవసుధాతలంబున నభీష్టమహావిభవానుభావముల్

౬. దేవీభాగవతము. ఇదియు ములుగు పాపయారాధ్యమహాకవిప్రణీతమె. దీనిని శ్రీరాజా వాసిరెడ్డి వెంకటాద్రినాయుఁడు బహద్దరు మన్నెసుల్తాను గారి కంకితము గావించియున్నవారు.

చం॥ వదనమునన్ ధరాసురుల బాహువులన్నృపసంతతిన్ నయం
బొదవఁగ నూరుగర్భమున నూరుజులన్ జరణాంబుజంబులన్
బడపడి తుర్యవర్ణుల సమస్తగుణాభ్యుదయప్రపూర్ణులన్
విదిత మనస్కులన్ గనియె విశ్రుతి గాంచిరి వారు దిక్కులన్.

క॥ అక్కులమున రిపుతతులన్
జిక్కులు వెట్టుచు వెడంద సిరులం దొరలన్
ఓక్కల మెచ్చఁగ సొబగునఁ
జుక్కలదొరలనఁగఁ గమ్మశూరులు దొరలున్.

౭. శ్రీ వాసిరెడ్డి వెంకటాద్రినాయుఁడుగారి కంకితముగానే కృతి యీయఁబడిన "వెంకటాద్రిగుణరత్నావళి" యను నలంకార గ్రంధము సంస్కృతమున శ్రీ చర్ల వెంకటశాస్త్రిగారు రచించి యున్నవారు.

తత్ర మహాకులీనతా నామ కులే మహతి సంభవః ॥యధా॥

శ్లో॥ యోభూభృద్భస్మద్య శేషామరమకుటమణి శ్రేణిసీరాజితశ్రీ
నాధాంఘ్రిర్యస్య చైకా వహతి ధురమియం హ్యుర్వరాఖర్వసర్వాం
సోదర్యాన్యా భవాన్యా రమయతి రమణం స్వర్ధునీపావనీశం
తత్ర శ్రీవాసిరెడ్డ్యన్వయ ఇహ జయతి శ్రీపతి ర్వేంకటాద్రిః ॥

౫. సుబ్బనృపాలీయము=ఇదియొక యలంకారగ్రంథము. దీనిని రచించినవారు గని శేషకవిగారు. కృతిపతులు బొమ్మలాపుర సంస్థానాధీశులును గమ్మకులావతంసులు నగు సుబ్బానాయుఁడుగారు. అం దిట్లున్నవి.

గీ॥ గంగతోడుగ హరిపదకమలమందుఁ
బుట్టి యవరకులంబునఁ బూర్వగతిని
సార్థకంబని పూతమై యలరు నందు
వెలయఁ దాటంకకుల మిల విపులమగుచు.

౬. శ్రీకృష్ణభారతము. ఇది కవిరాజు శ్రీకృష్ణమూర్తిశాస్త్రిగారిచే రచియింపఁ బడుచున్నది. ఈకృతినందుకొన్నవా రిప్పటికి సజీవులయి యున్న శ్రీమంతు రాజా నాసిరెడ్డి చంద్రమౌళీశ్వరప్రసాదు బహద్దర్ మన్నెసుల్తానుగారు.

సీ॥ సకలసురాసురప్రకరార్చితాచ్యుత
సదమల పదకంజసంభవంబు
పావనీకృతవిష్టపత్రయసురనిమ్న
గాకృపాకలిత జఘన్యజంబు
వేదవిద్భూదేవ పాదపంకేజస
మారాధనాతి భక్త్యంచితంబు
న్యాయసమాసాదితాఖండ ధనసంచ
యాధరీకృత రాజతైలబిలము

గీ. శాసితాఘంబు పరమార్థ సంయుతంబు
సన్నుతాచార నిరతంబు సదమలంబు
పరమవిభవంబు సత్కృతివర్ణితంబు
తుర్యవర్ణంబు కీర్తినొందును ధరిత్రి.

గీ॥ అల్లవర్ణంబునం దొగి నవతరించి
కమ్మవారన మిగుల విఖ్యాతిఁగాంచి
కొండలొప్పిరి వల్లుట్లగోత్రభవులు
భవసమారాధనాత్తవైభవులు కవులు.

## రెడ్డివారు - వారందుకొనిన కృతులు.

౧. భద్రాయురభ్యుదయము. ఈకృతికర్తలు రావాక లక్ష్మీపతి కవివర్యులు. కృతిపతులు దోమకొండ సంస్థానాధీశులు, వీరు పాక నాటిరెడ్డికొలమువారు. వీరివంశావతారము___

సీ॥ శ్రీవిష్ణుదేవుని శ్రీముఖాబ్జమునందు
నతులాగ్రజన్మసంతతి జనించె
భాసురంబైన తద్బాహుదేశంబున
సదయపార్థివవంశ ముదయమయ్యె
దేవదేవునిసక్థి దివ్యస్థలంబున
వైశ్యాన్వయం బుద్భవంబునొందె
లక్ష్మీశపదకమలద్వంద్వమునఁ గీర్తి
సహితశూద్రకులంబు సంభవించె
గీ. నందు సచ్ఛూద్రనికర మింపొందుచుండ
నాడునాటికి శ్రీ పాకనాటిజనన
ముద్భవైశ్వర్యయుక్తమై యవనిఁ బరఁగె
రాజరాజేశ్వర కృపాభిరామ మగుచు॥

కం॥ ఆపాకనాటివంశో
ద్దీపకుఁడై కామినేఁడు దృఢతరబలసం
తాపితపరభూపాలకుఁ
డై పొలిచె సమస్తలోక మభినుతి సేయన్॥

౨. కాశీఖండము. ఇది శ్రీనాథమహాకవి రచితము. దీనిని కృతి నందినవారు రాజమహేంద్రపురమును బాలించినవీరభద్రారెడ్డిగారు.

సీ॥ కలశాబ్ధికన్యకాకరపల్లవద్వయీ
సంవాహనక్రియాసంయుతంబు
నిఖలవేదాంతవాణీవధూధమ్మిల్ల
బహుళపుష్పామోద భావితంబు
పరిణతనానాసుపర్వకిరీటసంఘాత
రత్నాంబునీరాజిరాజితంబు

సనకాది సన్మునీశ్వరమనోమండపా
భ్యంతరరత్నదీపాంకురంబు

గీ. పతగకేతను శ్రీపాదపంకజంబు
కారణంబుగ జన్మించె భూరిమహిమ
గంగ సైదోడు రిపుకోటిగళముత్రెంచు
నాలుగవజాతి సముధికోన్నతవిభూతి॥

ఉ॥ రాజశశాంకశేఖరుఁడు రాజకిరీటవతంస మష్టది
గ్రాజమనోభయంకరుఁడు రాజులదేవర రాజరాజశ్రీ
రాజమహేంద్రభూభువనరాజ్యరమారమణీమనోహరుం
డాజిఁ గిరీటి కీర్తినిధి యళ్ళయవీరనరేంద్రుఁ డున్నతిన్॥

3. భీమేశ్వరపురాణము. ఇది యనవేమారెడ్డి భూమీశ్వరున కంకితముగా శ్రీనాధమహాకవి రచించెను.

ఉ॥ కైటభదైత్యవైరిపదకంజమునం దుదయంబునొంది మి
న్నేటికి భ్రాతృభాతృకిని నెంతయునచ్చిన తోడఁబుట్టువై
హాటకగర్భముఖ్య నిఖిలామరమౌళి మహామణిప్రభా
పాటలవర్ణమైన యొకపావనవర్ణ ముదీర్ణ సంపదన్॥

వ॥ అప్పుణ్యవంశంబు కంసాసురధ్వంసి చరణపల్లవంబు తనకుఁ బుట్టినిల్లుగావునఁ గారణగుణసంక్రమంబునంబోలెఁ జామరతోమరచ్ఛత్రధనుఃఖడ్గాది చిహ్నోపశోభితంబై చదలేటి సీటివలని సోదరీయస్నేహలబ్ధంబులుంబోని పావనత్వ శుచిత్వ గాంభీర్యమాధుర్యంబులు చరితమనఃస్వభావవచనంబుల ధరియించి సైదోడుంబోదివి విశ్వంభరాక్రీడనంబుదనకు విడిచ్చిన పరమశాంతి యాంతరంగంబున సంతరించి నిఖిల ప్రపంచంబునకు నాధారంబై ప్రవర్తిల్లె. అందుఁబద్మనాయకులను వెలమలన, గమ్మలన, సరిసర్లన, వంటర్లన, బహుప్రకారశాఖోపశాఖాభిన్నంబులయిన మార్గంబులం ద్రిమార్గగంగాప్రవాహంబునుం బోలె గోత్రంబు లెన్నియేనియుఁ ద్రిజగత్పవిత్రంబులయి ప్రవహించుచుండఁ గల్పంబు లతిక్రమించి మన్వంతరంబులు జరిగి యుగయుగంబులు సరికడచి వత్సరంబులు చని కాలచక్రంబు లతిక్రమించుచుండఁ

జతుర్థకులమౌళిమండనంబై కీర్తివిహారఘంటాపథంబయిన పంటమహా న్వయంబునఁ బాకనాఁటిదేశంబున భద్రపీఠంబున నధివసించి సింహా విక్రమనగర దువ్వూరు గండవరాళిపట్టణంబులు నిజనివాసంబులుగా భూరిలతాదష్టాష్టాదశ ద్వీపాంతరాళులగు భూపాలగ్రామణులం ద్రిలింగ భూమండలాఖండలులను బోలయ వేమాన్నపోతాన్న వేమకుమార గిరీశ్వరాదులం బూజ్యసామ్రాజ్యపీఠస్థులం గాంచె.

పైమూఁడుగ్రంథములు రెడ్లు కృతులందినవి. ఇఁక రెడ్డివంశో ద్భవుఁడును బండితాఖండలుఁడును గవిశిరోమణియు నగు దోమకొండ సంస్థానప్రభువగు కామినేని మల్లారెడ్డి స్వయముగ రచించిన శివధర్మో త్తరఖండమునం దిట్లున్నది. వ॥ అట్లంగీకరించి మదీయవంశావతార వర్ణనాభిముఖుండనై యని చెప్పి యనంతరం బిట్లు చెప్పఁకొన్న వారు.

సీ॥ అక్షుద్రరుచిసముద్యద్గ్రహనక్షత్ర
తారకల్ కుసుమసంతతులుగాఁగ
భూర్భువస్స్వర్ముఖ్యభూరిచతుర్దశ
భువనము ల్సత్ఫలనివహములుగ
ప్రబలకూలంకషాంభఃప్రపూరితసము
ద్రంబులు మకరంద రసఝరులుగ
నబ్జజాది పిపీలికాంతనానాజీవ
గణము లు విహగాదికములుగాఁగ

గీ॥ గరిమఁ గన్పట్టు నల విరాట్పురుషకల్ప
కంబు. తత్పాదమున నుర్వి ఖ్యాతిసరణి
నుదయమై మించె విబుధసమ్మదవిభూతి
నాలుగవజాతి పూర్ణసంతానరీతి॥

మ॥ తెలివిన్ రంజిలునట్టి నాలుగవజాతిన్ గోత్రసంఘంబులో
పల గల్గం గమలాస్పదంబగుచు శుంభద్వాహినీమండితో
జ్జ్వలమై తన్ ఘను లాశ్రయింపఁగను రేవన్ బాకనాడన్వయం
బలఘుస్ఫూర్తి యశంబునొందె భువి క్షీరాంభోధిచందంబునన్ ॥

గీ॥ అట్టిపాకనాఁటియన్వయంబనెడు క్షీ
రాబ్ధియందు నుదయమై తనర్చె

కల్పభూరుహంబుకరణి రాచుళగోత్రి
మెలమి ద్విజులకెల్ల నిలయమగుచు॥
క॥ ఆరాచుళగోత్రిమునఁ ధీరవరేణ్యుండు కామినేఁ డుదయించెఁ
భూరమణకటక తేజో రారాజన్మహిమఁ బురుషరత్నంబగుచున్॥

—* తెలగవారు. వారందినకృతులు *—

మారనయను మహాకవి శ్రీ ప్రితాపరుద్రుని కొలువునందు సేనానాయకత్వంబు సంపాదించిన మల్లయ్యానాయుఁడుగారి కాంధ్రి మార్కండేయపురాణము రచియించి కృతియిచ్చియున్నవాఁడు.

క॥ ఆరాజీవజముఖబాహూరుపదంబుల జనించి రొగి బ్రాహ్మణధాత్రీరమణవైశ్యశూద్రులు భూరిగుణోన్నతు లగణ్యపుణ్యచరిత్రుల్॥

ఆ॥ ఆ చతుర్థకులసుధాంబుధి నుదయించె
నమితకాంతిచంద్రుఁ డవనిభరణ
దిగ్గజేంద్రమును వితీర్ణమందారంబు
మల్లసైన్యవిభుఁడు మహితకీర్తి॥

౨. మధురమండలమేలిన తెలగనాయుళ్ళలో విజయరంగ చొక్కభూపాలుని మంత్రి సముఖను మీనాక్షినాయుని కొడుకు వెంకటకృష్ణప్పనాయుఁడు జైమిని భారతమను వచనప్రిబంధం బశ్వమేధపర్వము రచించినట్లు పాండ్యమండలచరిత్రిలోఁ గలదుకాని యందలికృతికర్త వంశావతారపద్యములు లభించలేదు. కాని వెంకటకృష్ణప్పనాయునికిఁ బూర్వుఁడో పరుఁడో యగు కేశవప్పనాయుఁడు సారంగధరచరిత్రిము కృతినందినట్లున్నది. అం దిట్లున్నది—

క॥ శరణంబులు జగముల కాభరణంబులు వేదములకుఁ బంకజలక్ష్మీ
కరణంబులు నారాయణచరణంబు లెసంగు శూద్రిజాతికి నిరవై॥

క॥ నాలవవర్ణంబనిమెడు పాలసముద్రింబునందు భావుకలక్ష్మీ
లోలుఁడు లోకావనకరుణాళుఁడు శ్రీకేశవప్పనాయుఁడు వెలసెఁ॥

—♦ వెలమవారందిన వ్రాసినకృతులు ♦—

౧. జటప్రోలు సంస్థానాధీశులు రేచర్లగోత్రిపవిత్రులు సురభి మల్లనమాపాలపుత్రులు పిల్లలమర్రి భేతాళనాయనింగారి వంశీయులు

మాధవరాయణింగారు "చంద్రికాపరిణయంబను పద్యకావ్య ప్రబంధంబు రచియించెను. అందుఁ దనవంశం బిట్లు వర్ణించెను.

సీ॥ పద్మాహితకరప్రభాభాసమానంబు
సురవాహినీభూతిశోభితంబు
కవిమండలగవీనికాయాది గేయంబు
జగదేకపావనాచారయుక్త
ముజ్జ్వలత్పదనీకయోగావలంబంబు
చారుపుష్కరపదసంగతంబు
ఘనసర్వమంగళాకాంతిరూపఖ్యాత
మనుగతానంతరత్నాంచితంబు
గీ॥ చెలఁగు నట్టి విష్ణుపదం బశేషభువన
మండనైకాభిపూర్ణతా మహితమగుచు
నింద్రియజ్ఞానవిషయతాతీతవృత్తి
యగుచు శ్రుతినివేద్య గుణాశ్రయంబు నగుచు॥

చ॥ వికసితపంకజాతనవవిభ్రమమై ఘనగోత్రతాభిభూ
తకమఠనాథమై యరుణధామవిభాసితమై ద్విజోత్తము
ప్రకటితహర్ష యోగభరభావుకమై ధరయందుఁ బద్మనా
యకకుల ముద్భవించె నట నాత్మజనుష్పదతుల్యవైఖరిః॥

క॥ ఆసంతతిఁ జాపకళావాసవి చెన్నొందె సింగవసుధేంద్రుఁడు ఘో
రాసిమహోరాశి మహాహోద్భాసి హుతాశావలీక్షపరవంశజుఁడై॥

౨ అలంకార చంద్రోదయము. ఇది యిమ్మానేని శరభలింగ కవివరునిచే రచియింపఁబడినట్లు శ్రీ కందుకూరి వీరేశలింగకవి కవుల చరిత్రలో వ్రాసెనుగాని వీరివంశావతారపద్యము లిం దెక్కారణమునో వివరింపలేదు. కాని దీనికిఁ బీఠిక వ్రాసిన తిరుపతి వెంకటేశ్వర కవు లీయన నిమిత్తమాత్రపు శూద్రుఁడని వ్రాసియున్నవారు. బందరు మున్నగుచోట్ల నీతెగలో నింతవఱకునున్న పెద్దలు సచ్ఛూద్రులుగానే వాడొనుచున్నారు. సంస్కర్త లెటులన్నను గాదనువారు వారివారి పెద్దలే కాన విశేషించి వ్రాయనేల!

3. రంగారాయచరిత్ర. దీనిని గృతినందినవారు నర్సారావుపేటసంస్థానాధీశులగు రాజా మల్రాజు రామనృపాలమౌళిగారు. కృతికర్తలు దిట్టకవి నారాయణమహాకవిగారు. ఇందుఁ గృతిపతులు వెలమవారు. ఇందుఁ గవి యిట్లు వర్ణించెను.

వ॥ అని యనునయించినఁ గౌతూహలంబు వొడమి కృతిపతి వంశావతారక్రమం బభివర్ణించెద నని.

మ॥ సనకాదు ల్భజియింతు రెవ్వని పదాబ్జాతంబు నేపుణ్యశీ
లుని యంఘ్రి జ్జనియించి జాహ్నవి కడుఁ లోకత్రయీజీవపా
వని యౌ నట్టి రమామనోహరుని దివ్య శ్రీపదాంభోరుహం
బున జన్మించిరి పద్మనాయకులు విస్ఫూర్తిఁ బ్రవర్తిల్లుచున్.

క॥ ఆపద్మనాయకాగ్రణు
లేపలరెడు వేడ్క డెబ్బదేడగుగోత్ర
వ్యాపాదితనియమస్థితి
దీపించిరి వెలమసంజ్ఞ దేజరిలంగన్

౪. రంగారాయచరిత్రలోఁ గృతినాయకులగు రంగారాయుల వంశావతారం బి ట్లభివర్ణింపఁబడినది.

చ॥ పరమపవిత్రమౌ భువనపావని జాహ్నవి గల్గె నేమహా
పురుషునిపాదపద్మమునఁ బుణ్యతమంబగు తన్మురద్విష
చ్చరణసరోరుహంబున నె సంభవమందిన కారణంబుచే
నరయఁగఁ బద్మనాయకులునా వెలమ ల్నుతిగాంచి రిమ్మహిన్

ఇంతవఱకుఁజూపిన కమ్మ, కాపు, రెడ్డి, వెలమ శాఖీయుల ప్రభువుల వంశావతారఘట్టంబులందలి పద్యములలో నీశాఖీయులకు శూద్రపర్యాయంబులగు తుర్య తురీయ చతుర్థ నాల్గవ పాదసంభవేత్యాది పదంబులెగాని పద్మ తుత్రియాది పదంబులు వాడఁబడలేదు. సరిగదా కొల్లూరుసభలో మన త్రిపురనేని రామస్వామికవిగారి శంకలగు 'బ్రహ్మవల్ల జనించలేదు, విష్ణుభక్తులగుటచే విష్ణుపాదమందుఁ బుట్టినట్లు వ్రాసి'రనుదానికిం బూర్వపక్షముగాఁ జూపిన యుదాహరణపద్యభాగముల నిష్పక్షపాతముగ గమనింపవలెను.

ఋషిగోత్రములున్నవారు బ్రాహ్మణులైనకమ్మలని ముందె తెల్పియుంటిని. అమరావతిశాసనములోని ఋషిగోత్రజులు బ్రాహ్మణులగుకమ్మలె. క్రీ. శ. 1000 సం॥ అమ్మరాజవిజయాదిత్యుని శాసనములోని ప్రతిగ్రహీతలును బ్రాహ్మణులగుకమ్మలే. అందలి విశేష్య విశేషణము లేమాత్రపు సంస్కృతభాషాజ్ఞాన మున్నవానికిని దెలియఁగలవు. పూర్వకాలమునఁ గమ్మవారు బ్రాహ్మణులయి యుండిరని మన రాఘవయ్యచౌదరి వ్రాసెను. వారు బ్రాహ్మణులగు కమ్మలకుఁబుట్టిన కమ్మబ్రాహ్మణులేగాని శూద్రులగు కమ్మలకుఁ బుట్టిన బ్రాహ్మణులు గారు.

క్రీ. శ. 1011 సం॥ పు టయిదవ పశ్చిమచాళుక్య విజయాదిత్యుని యాలూరుశాసనమునఁ జేర్కొనిన విప్రకులకమలభాస్కర దిండి పండితపుత్రత్వాది పదవాచ్యులు కమ్మబ్రాహ్మణులని కప్పగంతు వేసెను. శూద్రులగుకమ్మవారనుభావము మదినుంచుకొన్నట్లు పై పదిప్రశ్నలనుబట్టి తేలునుగాని విప్రచరిత్రలో విప్రుల విప్రజాతీయపురుషులఁ దిట్టుటచే నాతనిభావము గోడమీఁది పిల్లివాటముగానున్నది. అట్లే త్రిపురనేని రామస్వామిచౌదరిగారు తన సూతపురాణము ప్రథమభాగములో దేవతలను దేవఋషులను నిందించుచు విప్రుఁడా! బ్రాహ్మణేతరయువకులఁ గొండపల్లెకుం గొంపోయి పరాభవించఁదలఁచితివిగా! నీమాయ లెన్నాళ్లు సాగు ననుటకు బ్రాహ్మణేతరయువకులం గొంపోయి కాకతీయరాజ్యాంతమందుఁ గొండపల్లి కొండవీడు నమరావతి వెంకటగిరి మధురపత్తనదుర్గము నేలించి వారివద్ద విప్రులు మంత్రులుగానుండి కంటెని ఱెప్పవలెఁ గాపాడిరని కలకూరగంపలో మున్నె వ్రాసితినిగాన విప్రశబ్దము శూద్రులగుకమ్మలపరముగాదని తేలినదిగదా !

కొల్లూరుసభలోని వివాదలో వైశ్యులకన్న ముందు కమ్మరెడ్డి మున్నగు సచ్ఛూద్రులకుఁ దీర్థప్రసాదాదు లీ పిలు లేదని చెప్పిన పుష్పగిరిపీఠాస్థానపండితులగు మల్లాది రామకృష్ణవిద్వచ్ఛయనులుగారికి వాదకాలమందుఁ బైనాల్గుజాతులవారి పూర్వచరిత్రలు లభింపక

మార్కండేయోత్తరపురాణోత్తరభాగము మాత్రమే లభించినందున నందలిశ్లోకములనుబట్టి పై నాల్గుజాతులవారు తల్లిజాతినిబట్టి సంకరులని వ్రాసిరికాని యది సత్యేతరము. ఈకలిలో గుణకర్మములనుబట్టి జాతులేర్పడినవను రాఘవయ్యచౌదరి సిద్ధాంతమును ద్రావిడులము మాపూర్వులు చెంచులని వ్రాసిన శ్రీ. రామస్వామిచౌదరిగారి సూతపురాణపు రెండవభాగసిద్ధాంతముగూడ నట్టివియె.

ఇందుఁ బైనాల్గుజాతుల ప్రభువులలోఁ గమ్మవారు రెడ్లుఁ గలసిమెలసియున్నట్లు ద్రౌపదీ పరిణయములోని యీక్రిందిపద్యముల వలనఁ గానన య్యెడి [వసుధ రాజ

గీ॥ తిరుగఁబడినట్టి పశ్చిమాధిపుల స్వభుజపటిమ నరిగాపుల నొనర్చి
రాజనెడి వాసి రెడ్డికి నోజ నిల్పె సారశాలి సదాశివవీరమౌళి॥

గీ॥ వాసి రెడ్డికి నిల్పుటవలన నాఁటఁ బట్టి ధాత్రీసదాశివప్రభుని కతని
వంశమునఁబుట్టువారికి వాసిరెడ్డి వారనెడి ధీరపౌరుషాహ్వయముగల్గె.

చ॥ తనహృదయంబునం దల సదాశివనాయని దోఃపరాక్రమం
బున కెద మెచ్చి రెడ్డి నృపపుంగవుఁ డాద్రవిడాభిధోపవ
ర్తనమునఁ గొంతిరాజ్యము గరమ్ము దిరమ్ముగ నేలుకొమ్మటం
చు నొసఁగె నా సమిజ్జయ యశోధనశాలికి శౌర్యహేళికిన్॥

ఇట్లు సప్తసంతానములలో నొకటియగు కృతులంది తాము వ్రాసి మాచతురాననసంతతి బ్రాహ్మణభక్తిపరులై కృతికర్తలకుఁ దాంబూల జాంబూనదాంబరాభరణాగ్రహారాదు లొసంగి పుత్రపౌత్రపారంపర్యముగా మాకు జీవనోపాధు లొసంగిన ప్రభువంశీయులయిన మీర లీ కలిలోఁబుట్టినజాతి వదలి యింకొకజాతికిఁజెందినట్లు వ్రాయు గుణకర్మజాతిసిద్ధాంతము మాగొంతులోఁ బ్రాణము లున్నంతకాలము సహింపము. బ్రాహ్మణులు తమకు వేదముచెప్ప లేదను క్రౌర్యములో మన సూర్యదేవర రాఘవయ్య (కమసాలి) విశ్వబ్రాహ్మణుల పాదముఁబట్టి వేదము సదివి వారికి గురుదక్షిణగా మమ్ము మాజాతిని మాజాతి ఋషులగు వశిష్ఠాదులను బూతులుదిట్టుట కంతకన్న సహింపము.

వెలగల సుబ్బారెడ్డి సూర్యదేవర రాఘవయ్యలవలె వేమనపద్యముల లోని ప్రక్షిప్తముల నిరాధారముల నశాస్త్రీయములఁ బ్రమాణములు గాఁజూపి నిందింపఁదలఁచిన ననేక పద్యము లీపై నాల్గుజాతులవారిపై జాతిద్వేషముచేఁ గల్పించి వ్రాసినవి చూపఁగలను. పై నాల్గుజాతుల వారు పరిశుద్ధయోనిబీజసంభవులుగాని సంకరజాతులు గారని పై గ్రంథములే సాక్ష్య మీయుచున్నవి. వలయుచో సభాముఖమునఁ జర్చింతము.

## ముగింపు

రెడ్డికులనిర్ణయచంద్రికకుఁ టీక వ్రాసిన జి. యస్. బి. సరస్వతి రెడ్డివారికిఁ గాకతీయులకుఁ గమ్మవారికిఁ గాకతీయులకు సాగివారు మున్నగువారికి సంబంధము లున్నట్లు కల్పితగాథలు గనఁబఱచెను. కాలకర్మవశమునఁ గాకతీంద్రుని గొల్చి కాపులెల్ల వెలమకమ్మలైరి, యని పద్మనాయకచరిత్రలో నున్నట్లు మన సూర్యదేవర రాఘవయ్య జి. యస్. బి. సరస్వతినడిగిన 5 వ ప్రశ్నగా వ్రాసి గోదావరిపత్రిక 8-6-20 లోఁ బ్రచురించెను. ఇదిగాక కొందఱు కమ్మ, రెడ్డి, తెలగ, వెలమ ప్రముఖులు కాకతీయులవద్ద సేనాధిపతులైయుండి కాకతీయ రాజ్యాంతమందు వారిరాజ్యమును విభాగించి జమీందారులై ప్రభుత్వముచేసినట్లు చరిత్ర ప్రతీతిగలదు. సేనాధిపత్యము హైన్యమన్నచోఁ గొమ్మనదండనాథుఁడు ద్రోణాచార్యాదులు సేనాధిపతులేగదా. రెడ్డికుల నిర్ణయచంద్రిక నిర్మించిన శేషాద్రిరమణకవులు రెడ్లు క్షత్రియులనుటకుఁ గొందఱు క్షత్రియులతోను క్షత్రియాభాసులతోను బాంధవ్యములున్నట్లు వ్రాసిరి. భద్రాద్రియురభ్యుదయము కృతినందిన దోమకొండ ప్రభువులు దాము శూద్రులమని కంఠోక్తిగా వ్రాయించి కొనియుండ ఇంటివాఁడు పట్టిగేదెయనిన బయటివాఁడు పాడిగేదెయనె

ననుసామెతగా నిప్పటి రాజరాజేశ్వరరావుగారిని మెప్పించుటకై యతి కినదిగాని వేఱొండుగాదు. ఇట్లే ముక్త్యాలప్రభువులు కృతినందినకృష్ణా మాహాత్మ్యములోఁగూడ బ్రహ్మదేవుని పాదకమలమందు శూద్రులు పుట్టిరనియు నట్టిశూద్రులలో వాసిరెడ్డివారివంశము చాలవన్నె కెక్కె ననియు వ్రాయించికొనియుండఁ గమ్మవారు క్షత్రియులని మోమోట మిఖై పొట్టకూటి సన్యాసులు పండితులు మున్నగువారు కల్పించిన యపార్థములు నమ్మి బొల్లిని మునిస్వామినాయుఁడుగారివంటి పాశ్చాత్య విజ్ఞానధురంధరులుసహితము దాము కాకతీయుల తెగలోనివారమనుట వింతగదా ! ఇట్టి దృష్టాంతముల నెన్నియో చూపితిఁగాన స్థాలీపులాక న్యాయముగా నీ ముఁగింపుమాటలేగాక పైనాలుగుజాతుల జమీం దారులందిన కృతులలోని వంశావతారఘట్టములు సవిమర్శగాఁ బరిశీ లింపుఁడు.

గీ॥ "సప్తసంతానములలోఁ బ్రశస్తిగాంచి
ఖిలముగాకుండునది ధాత్రిఁగృతియెగానఁ
గృతి రచింపుము మా"...... కని కృష్ణదేవరాయ లనెను.

అట్టికృతుల పైనాల్గుజాతులప్రభు లందిరి.

శ్లో॥ స్వగృహే పూజ్యతే మూర్ఖః, స్వగ్రామే పూజ్యతే ధనీ, స్వదేశే పూజ్యతే రాజా" యన్నట్లు పైనాల్గుతెగలలోని ప్రభువులు సామాన్యులా ? వారివంశచరిత్ర లారసి సత్కులీనతను బాటింపుఁడని మఱిమఱి హెచ్చరించు ప్రాక్టికల్‌వాది, మండ చినవెంకయ్య.

చంద్రికా ముద్రాక్షరశాల, గుంటూరు.

—* ద్వాదశాక్షరమాహాత్మ్యము. *—

ఆ॥ అని వచింప "ద్వాదశాక్షరమాహాత్మ్యమును సవిస్తరముగ వినుచు మనసు!
ఊన్న వర్ణములును నొందవెడి ఫలమును నేను దానిఁజేయునైన విధము." ౧౦౬౬

క॥ అని గౌరి యడుగ శివుఁ డిట్లనుఁ "బ్రణవముతోడ ద్వాదశాక్షరమంత్రం
బును విప్రబాహుజోరుజు లనుదినము జపింపవలయు నంబుజముఖిరో! ౧౦౬౭

తే॥ స్త్రీలు శూద్రులుఁ బ్రణవముఁ జోలిపోక యది జపింపంగవలయుఁజూ సదమలాంగి!
ప్రణవమునువీడి ప్రకృతులుఁ గాముకనామమో వడక్షరమో జప మొనరుచునది. 

చ॥ క్రమమిది సర్వవర్ణులకుఁ గంజదళాక్షి! జపంబునందునన్.
క్రమమునువీడి చేయ నరకప్రదుఁడౌ విభుఁ డల్క్యఁబూను" నా
నుమయను. "నేఁ ద్రిమాత్ర మదినుంచి జపింతును శ్రీశుఁ. గాని వా
క్యములకుఁగూడ గోచరముగాని తదాకృతి యెట్లొయుంకుదుగ్" ౧౦౬౮

సీ॥ అనియిట్టు లడుగుటయును "నమోభగవతే వాసుదేవాయ" యన్ భాసురాక్ష
రంబులు జపియింపు మంబుజముఖి! సదా. స్త్రీలకుఁ బ్రణవంబు చెల్ల" దనుచు
శివుఁ డుత్తరంబిడె. శివ యంత "సప్రణవంబైనయప్పుడే ద్వాదశాక్ష
రంబగు. నాకుఁ దత్ప్రణవమం దధికారమే యుండదంటివి. యెట్టులింక
ప్రణవమందు నేను బడయుదు నధికార" మనుడుఁ జంద్రచూడుఁ డఖిలదేవ
తలకు నాది ప్రణవ. మల త్రిమూర్తులు నందు సతులుఁగూడి యుండ్రు సంతతమును

క॥ అం దఖిలభూతములు నింపొందఁగ భాగానుసార ముండును. మఱి యా
చందంబునఁ దీర్ఘంబులు నందు వసించెడిని. బ్రహ్మమది. మోక్షంబున్ ౧౦౬౯

ఆ॥ ఎపుడు నీవు దేవి! యెలమిఁ జాతుర్మాస్య హరిని గూర్చి తపము నాచరింతొ
అపుడు ప్రణవసహితజపమును గావింప యోగ్యయగుదు. వేమియున్న దింక ౧౦౭౦

క॥ తపమునఁ గోరికి దీరును. దపమునన మహాఫలంబు దా ఘటియించున్.
తపమున సర్వము నగుఁ. దత్తపమే సులభంబుగాదు ధాతుణిఁ బ్రజకున్. ౧౦౭౧

క॥ కీరితి సౌభాగ్యంబును నోరిమి నిజ మాదియైన యురుగుణనికరం
బేరుపడుఁ దపమువలనను. జారుముఖీ! తత్తపం బశక్యము చేయన్. ౧౦౭౨

క॥ ఎపుడు తపము వర్ధిల్లునో యపుడే హరిమీఁదిభక్తి యభివృద్ధంబౌ.
ఎపుడది లేక కృతంబగు నపుడు తపంబునకు హాని యారంభమగున్. ౧౦౭౩

ఆ॥ ఎంతవఱకు విష్ణు నెద సంస్మరించి జిహ్వాంచలము పవిత్ర మాచరింతొ
అంతవఱకుఁ దపము లబల! గఱ్ఱెడి జనులదేహములను సంతతంబు. ౧౦౭౪

తే॥ ఎట్లుదీపము వెలిగింప నెంతగాఢమైనచీఁకటియును నాశమందఁగలదొ
అట్లు శ్రీహరికథనుండి యఘచయంబు పంచబంగాళమైపోవుఁ బద్మనయన
ఆ॥ శాన హరిపరుండఁబూని చాతుర్మాస్య శుద్ధహృదయుడగుచు శోభనాంగి!
ప్రణవసహితముగను బఠియింపు మంత్రరాట్టైనయట్టి ద్వాదశాక్షరంబు ౧౦౫
ఆ॥ ద్వాదశాక్షరాధిదైవతంబయిన యా మాధవుండె ప్రీతమానసుఁడయి
బ్రహ్మరూపమగుచుఁ బరఁగు నఖండితజ్ఞానమొసఁగఁగలఁడు మానవతిరొ!"

—* పార్వతి తపస్సుచేయుట. *—

క॥ అనియిటు వాక్రుచ్చుటయును విని చాతుర్మాస్యయందు వెడలి యుమ హిమా
వనిధరశిఖరంబునకును జనియెఁ దపంబును జరింప దానవరేణ్యా! ౧౦౬
సీ॥ అష్టవిధంబైన యా బ్రహ్మచర్యంబు కడునిష్ఠమైఁ జక్క నడపుకొనుచు
వసనత్రయంబు సువ్రతమంచు భావించి తనశరీరంబునం దాల్చికొనుచు
బాల్యమాదిగ నెప్డు బాసటైవర్తించు మంచియాళులనొద్ద నుంచుకొనుచు
క్షమ లోనుగాఁగల సకల సద్గుణములు వీడిపోకుండఁ గాపాడుకొనుచు
శంకరునిగుఱించి సలిపినతపమునం బోలె మేలియొడలు తూలిపోవ
అల త్రికాలములను హరిశంకరుంగూర్చి సలిపెఁ దపము నియమములకొమార్తె
సీ॥ ఏమె యోగీశ్వరధ్యేయయై వర్తిల్లు నేమె భువనవంద్యయై పరంగు
ఏమె యీ జనయిత్రి యీ ప్రపంచమునకు నేమెయే ప్రకృతిస్వరూప తాను
ఏమె తటిత్కోటి శాన తనూకాంతియం దేమె గుణాతీత యేమె విరజ
యన్మనంబులు పృథివ్యప్తేజఆకాశానంతముల్ యద్వ్యాప్త మఖిలజగము
ప్రకృతికంటెఁగూడఁ బ్రాక్తన యేమె స్పృహాదిరూపమునను నవనిఁ ద్రుప్తి
దాత్రి యేమె యామె తపము చాతుర్మాస్యమునఁ బొనర్చి శుద్ధి నెనసె నపుర!

—* మునులు శివుని శపించుట. *—

ఆ॥ అద్రిరాజతనుజ యా ప్రకారంబుగా నుగ్రతపము సేయుచుండుటయును
హరుఁడు మరునిచేత నవమానితుండయి దేశదేశములను దిరుగఁదొడఁగె. ౧౦౭
సీ॥ కూరుచుండునుబోయి చారుధరాజము ల్వ్యాడఁగాఁబడ వానినీడలందు.
సుస్నాతుఁడగుఁబోయి శుద్ధజలంబులై తేజరిల్లెడి మేటితీర్థములను.
ఈఁదులాడునుబోయి యిద్దరి యద్దరిం దన్నిపా లెడి యేళ్ళమిన్నలందు.
ఎగిరి దూఁకునుబోయి యెంతయేని యగాధజలములై విలసిలు కొలఁకులందు.
తాప మపనయింపఁ దత్ప్రకారంబుగా బలుశ్రమములు పడియు ఫలములేక
అలల లలిఁజెలంగు యమునానదిం బడెఁ గడమఁ బోయి గరళగళుఁడు శూద్రి!

చ॥ పడి యవగాహమొందగుడుఁ బైజవనా ! యిఁక నేమిచెప్పుదున్
మృడునిశరీరమందుఁగల మేటిస్మరాగ్నిని దహ్యమానమై
వడి మసిబుద్దివోలె రహిఁబాసి కడంగను నల్లనై కనం
బడియెఁ దదాపగాజలము. పాదములంబడియాక యంతటన్. ౧౯౫

తే॥ "కరుణసేయుము దేవేశ ! నిరతమేను నీకు వశురాల" నవుడు నీలకంఠుఁ
"డీసుతీర్థంబునకువచ్చి యేపుమాంసుఁ డాడుఁ దదఘసహస్రము లీడిపోవు. ౧౯౬

క॥ హారతీర్థమనఁగనియ్యది ధరణిని విఖ్యాతమగుచుఁ దతపుణ్యంబౌ
నరుగు" మటంచని యుచటనె హరుఁ డంతర్ధానమొంది యటుతరువాతన్ ౧౯౭

సీ॥ వలరాజు కడువేడ్క వచ్చి వసించెనా నంగంబు కడు మనోహరముచేసి
తుమ్మెదచొక్కులం దులఁదూఁగు నెఱులచేఁ గుదిరించి సొగసుగాఁ గొండసిగను
పాలమీఁగడఁబోలు భసితంబుచేఁ ద్రిపుండ్రములు లలాటమం దమరదిద్ది
డమడమయని మ్రోయు డమరుకంబును గేల్ని నెంతయు వింత వాయించుకొనుచు
మునులపల్లియలకుఁ జని యాడుపాండ్రులో నాడి పాడి నవ్వి యాత్మచాప
లంబుఁ జూపుచుం దదంబుజముఖులను మోహసాగరమున ముంచివైచె. ౧౯౮

తే॥ పతుల శుశ్రూషయును నింటిపనులు మాని యతఁడె పతియను భావన నగ్గలంబు
సరససల్లాపములు ప్రీతి సల్పుకొనుచు వెంటఁబడి రమ్మునీంద్రుల వెలఁదు లకట !

క॥ మును లా దుశ్శీలంబును గనుగొని కినుకనువహించి కరములఁ గట్టెల్
గొని "యీ యనయుండెవ్వఁడొ చననీయక పట్టుకొనుఁడు చంపుఁ" డటంచున్.

క॥ వెనుదగులుటయుఁ బలాయన మొనరించెను విశ్వమంతయును జీవాంశం
బున నిండియుండు శంభుఁడు మునులకు భీతిల్లి యపుడు ముచ్చువిధమునన్

క॥ జేయుఁడు గ్రాహ్యుఁడు భేద్యుం డాయన గాకుండుటయును నాగ్రహమున శా
పాయుధులందఱుఁ దోయిటఁ దోయములు గ్రహించి దృష్టి దోవీథిని బోన్

క॥ "యుల్లింగముకొఱకై మునిపల్లియలం జొచ్చి ముచ్చుపగిదిని దుష్టుం
డిల్లాండ్రను హరియించెనొ తల్లింగము దెగ్గిలి యిపుడ ధరఁ బడుఁగాతన్" ౨౦౩

మ॥ అని వాక్రుచ్చుడు వజ్రరూపధరమా నా శాపపున్ని ప్పుచ
ప్పున నాధూర్జటి లింగము న్నఱకి యిబ్భూమిం బడన్ వైచె. నే
మనుదుం. దద్భగవానుఁ డంత రుధిరవ్యాప్తాంగుఁడై బిట్టు వే
దనకుం దాళఁగలేక మూర్ఛమునిఁగెం దా నేలపైఁ గూలుచున్. ౨౦౪

ఆ॥ అట్లు మూర్ఛవోయి యవనిపైఁ బడుటయు మునులు తత్సమీపమునకుఁ జనిరి.
అఖిలభూతములును నమరులున్ భీతిల్లి. రకట ! సంచలించె సకలజగము ౨౦౫

చ॥ శివుఁడతఁ డంచెఱింగి ఋషిసింహులు మానసమందుఁ గుందుచున్
వివశత "దైవ మెద్ది మహనీయము. యెంతటిఘోరకార్యమున్
దవిలియొనర్చినాము సుమనఃపరిపూజ్యుఁడు సర్వసాక్షియౌ
భవు భగవాను మూఢులము పాపులమై గురితింపలేకహా! ౧౧౦౮

సీ॥ ఎవ్వని దేహమం దీయెల్ల లోకము ల్వర్తిల్లు నా జగత్స్వామి హరుఁడు
నిర్వికారుండును నిర్వికల్పుండును నిరుపద్రవుండును నిర్మముండు
నిస్పృహుండును మఱి నిరహంకృతియు నైన శంభుండు కరము నజ్ఞాలదుర్బ
లులమైన మాచేతఁ దెలియంగఁ బడఁడాయె", నది యమ్మహేశ్వరు నంతికమున
గూరుచుండుటయును వారలఁగని పునశ్శాపభీతిచేత సరవి నతఁడ
దృశ్యుఁడగుచుఁ బఱచి దివికి గోలోక సంస్థితను సురభి సరిగఁ జేరఁబోయి

సీ॥ "జగదుద్భవస్థితిసంహారములఁ జేయు నంబ! కైకొనుము నా యంజలులను
రసభావముల నెల్లరం దృష్టి పెట్టెడి తల్లి పట్టుము నాదుదండములను
రసవిద్గణంబుచే వెస నెఱుంగఁగఁబడు మాత! గ్రహింపు మస్మన్నమస్సు.
బలమును స్నేహమ్ము బ్రజకుఁ బ్రసాదించు నమ! తీసికొనుము నా యర్చనముల
జననివీవు రుద్రసముదాయమంతకును. బుత్రివీవు వసుసమూహమునకు.
అనుజవీవు ద్వాదశాదిత్యులకు. వాంఛితార్థదాత్రివగుదు వందఱికిని ౧౧౦౯

సీ॥ తావకపదములం దా వేదములు నాల్గు స్తనములలోనఁ దత్సాగరములు
రవియును శశియును భవదక్షియుగమున రోమంబులను సురస్తోమములును
శృంగద్వయంబున శిఖరి సమూహంబు శ్రవణద్వయంబున స్పర్శనములు
నాభిని దీయూష మాభీలఖురములం బాతాళములు మూపుపైని బ్రహ్మ
తల సదాశివుం డెదం గేశవుఁడు మలమునను బన్నగములు మూత్రమందు
సాధ్య లస్థులందు జన్నంబు లగ్రభాగమునఁ బితృగణంబు గ్రాలు నెపుడు

ఆ॥ ఫాలమునను మఱి కపోలంబులను యక్షకిన్నరులును గలిగి యున్న నీవు
సర్వదేవమయివి సర్వభూతవివృద్ధికర్త్రివగుచు నుందు గాదె యెపుడు ౧౧౧౦

సీ॥ ధృతివి పుష్టివి నీవు బుద్ధివి స్వాహవు స్వధవును సిద్ధివి శ్రద్ధవగుదు.
లక్ష్మివి కీర్తివి లజ్జవు కాంతివి మతివియు మఱి మహామాయవగుదు.
సకలమహార్థసాధకవు. ముజ్జగములఁ గూడఁ ద్వద్రహితంబు కొంచెముండ
దగ్నిభట్టారకుం డాదిగాఁ గలయట్టి యమరాదులకుఁ దృప్తి యాచరింతు.
స్థావరంబును జంగమమై విలసిలు భువనమంతయు నీచేతఁ బూరితంబు.
అఖిలలోకంబులకు హితవయిననీవ యస్మదంగంబునకు హితవగుము తల్లి! ౧౧౧౧

౯ గోటేటి వేణుగోపాలరావుగారు, పోలీసుసర్కిలినస్పెక్టరు, నర్సారావుపేట

౧౦ నారాయణరావుగారు, దాతారుపల్లి

౧౧ రంగరాజు గోపాలకిషన్ రావు దేశముఖుగారు-పాపురం

౧౨ జూలూరి వెంకటరత్నంపంతులుగారు, గుంటూరు

౧౩ భాస్కరరాయుని వెంకట రామయ్యగారు, వంగపల్లి

౧౪ బుడంపాటి సుబ్బయ్యగారు, మర్చంట్, కాకినాడ

౧౫ బేలూరి రామన్నగుప్తగారు, సదాశివునిపేట

౧౬ రాచూరి సుబ్బయ్యగారు - శ్రీ శ్రీ విరూపాక్షసంస్థాన ప్రధానమంత్రి

౧౭ ఘంటంభట్లగారి వెంకటభుజంగముగారు - ముసలాపురం

౧౮ తిగుళ్ళ కృష్ణారెడ్డిగారు పటేలు - ముసలాపురం

౧౯ కప్పగంతు సుబ్బారావుగారు - పోలీసుసబినస్పెక్టరు - కొమ్మాలపాడు

౨౦ రంగావజ్ఝుల రంగయ్యగారు, నర్సారావుపేట

౨౧ శ్యామాపంతుల గోపాలరావుగారు - హైదరాబాద్.

౨౨ తిరుమలనల్లాన్ చక్రవర్తి వరదాచార్యుల అయ్యవార్లంగారు - శాతాపురం

౨౩ కన్నయ్యగారిసంగయ్యగారు-ముసలాపురం

౨౪ తాళెవలిమ లింగన్న మొకద్దంగారు-గడిపెద్దాపురం

౨౫ కిషన్ రావు దేశపాండ్యాగారు తాళ్లపల్లి

౨౬ వెంకటరాజయ్య, మక్తేదారు గారు - సీతారాంపురం

౨౭ సుబ్బారెడ్డి దేశముఖుగారు, క్షీరసాగరం

౨౮ కుంటపల్లి రామారావుగారు, సంగెం

౨౯ చివుకుల శ్రీరామశర్మగారు- నాగులుప్పలపాడు

౩౦ రాయచూరి బండేరావుగారు, అయినాపురం

౩౧ కొండంభట్లుగారి వెంకన్న గారు గుమ్మడిదల

౩౨ లింగాల సీతారామరెడ్డి బండారెడ్డి దేశముఖుగార్లు- నారాయణపురం

౩౩ చెన్నూరి నరసింహారావు దేశపాండ్యాగారు- పెదవీడు

౩౪ కందాళం కేశవాచార్యులుగారు-కిచ్చన్నపల్లె.

౩౫ కుంటుపల్లి అమృతరావుగారు-సంగెం.

౩౬ మాణిక్యంగారి బాలచంద్రయ్యగారు-హైదరాబాద.

౩౭ టేకులపల్లి కృష్ణారెడ్డిగారు, కేశవాపురము.

# అభినవసరస్వతి

సంపాదకుఁడు - నాగరఖండస్వర్ణకారవ్యవహారాది బహుగ్రంథకర్తయగు

జానపాటి పట్టాభిరామశాస్త్రి.

ఇది యొక మాసపత్రిక ఇందు వర్ణాశ్రమధర్మబోధక గ్రంథములును విమర్శనములును వ్యాసములును బ్రకటింపఁబడును. చందా సం॥ 1 కి రు 3-0-0

## ఈ కార్యస్థానమున వెలకుదొరకు పుస్తకములు.

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1 | కరిణీకోద్ధారిణి [పూరె వీరభద్రకవి] | ... | 0 | 4 | 0 |
| 2 | వాసంతికాపరిణయ నాటకము | ... | 0 | 4 | 0 |
| 3 | చమత్కారమంజరి (సింహాద్రి వెంకటాచార్యులు) | | 0 | 4 | 0 |
| 4 | విరూపాక్షపీఠగురుపరంపర | ... | 0 | 2 | 0 |
| 5 | నీతిగీతులు (సుమతిశతకమునకు సంస్కృతము) | ... | 0 | 2 | 0 |
| 6 | విశ్వబ్రాహ్మణశబ్దఖండనము, బ్రాహ్మణశబ్దవిచారము | | 0 | 2 | 0 |
| 7 | విగ్రహారాధన ఖండనఖండనము | ... | 0 | 4 | 0 |
| 8 | చిత్తూరుజిల్లాతీర్పు విమర్శనము (పత్రికాధిపతి) | ... | 0 | 4 | 0 |
| 9 | సంగదోషము | ... | 0 | 3 | 0 |
| 10 | అస్పృశ్యతానివారణ ఖండనము(మల్లాది రామకృష్ణచయనులుగారు) | | 0 | 8 | 0 |
| 11 | వత్సలనీతిశతకము | ... | 0 | 1 | 0 |
| 12 | నర్సారావుపేట శతావధానము (తిరుపతివెంకటీయము) | | 0 | 3 | 0 |
| 13 | పశ్యశబ్దవిచారము | . | 0 | 2 | 0 |
| 14 | పురశ్చరణము | . | 0 | 2 | 0 |
| 15 | శంతనురాజచరిత్ర | . | 0 | 14 | 0 |
| 16 | వర్ణవ్యవస్థ | .. | 0 | 4 | 0 |
| 17 | స్వర్ణకారవ్యవహారము | . | 1 | 8 | 0 |
| 18 | శుద్ధాంధ్రహరిశ్చంద్ర చరిత్రము | | 0 | 10 | 0 |
| 19 | అభినవశాకుంతల నాటకము | | 0 | 8 | 0 |
| 20 | సూతసంహిత-ఆంధ్రము | .. | 2 | 0 | 0 |
| 21 | స్కాందమహాపురాణాంతర్గతనాగరఖండము (౧ సంపుటము) | | 1 | 0 | 0 |
| 22 | డిటో నాగరఖండము (౨ సంపుటము) | | 1 | 8 | 0 |
| 23 | డిటో నాగరఖండము (3 సంపుటము) | | 1 | 8 | 0 |
| 24 | భారతీయప్రబోధము (పిశుపాటి చిదంబరశాస్త్రి) | | 0 | 4 | 0 |
| 25 | ధర్మనిర్ణయము | | 0 | 4 | 0 |
| 26 | భారతకథాతత్త్వనిర్ణయము(మల్లాదిరామకృష్ణవిద్వచ్చయనులుగారు) | | 0 | 4 | 0 |

అభినవసరస్వతీ కార్యస్థానము, జనపాడు, పిడుగురాళ్ళపోస్టు,

గుంటూరు జిల్లా.

Reg No 757

# అభినవసరస్వతి

యను నొక మాసపత్రిక.

నాగరఖండ స్వర్ణకారవ్యవహారాది బహుగ్రంథకర్తయగు
జానపాటి పట్టాభిరామశాస్త్రిచే
ప్రచురింపఁబడుచున్నది.

జానపాడు.


| | | |
|---|---|---|
| సంపుటము 21 | 1930 సం॥ జనవరి నెల | సంచిక 10 |


## విషయములు



చందానిర్ణయము సంవత్సరమునకు

| | | | |
|---|---|---|---|
| ప్రధానపోషకులకు | రు 25 0 0 | సహాయులకు | రు 5 0 0 |
| పోషకులకు | రు 10 0 0 | చందాదారులకు | 3 0 0 |

Printed at the Chandrika Press, Guntur,
and published at Janapadu by the Editor, Astavadhani
Janapati Pattabhirama Sastry,
author of Nagarakhandam, Swarnakaravyavaharam
etc., etc.